ప్రజాశక్తి

గురువారం 29 జూన్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

గురుకులాల్లో సీట్లు నిఫుల్

- అడ్మిషన్ల కోసం విద్యార్థుల తల్లిదండ్రుల క్యూ
- సిఫార్సు లేఖలతో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

ప్రజాశక్తి-గుంటూరు

సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాసంస్థల్లో ఈ ఏడాది సీట్లు నిండాయి. మొదటి జాబితాలోనే దాదాపు సీట్లన్నీ అయిపోయాయి. బాలికల విద్యాలయాల్లో పూర్తిగా భర్తీ కాగా, బాలుర విద్యాలయాల్లో అక్కడక్కడా కొన్ని సీట్లు మాత్రమే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. చదువు, వసతి సౌకర్యం ఒకేచోట ఉండటం, బాలికలు, బాలురకు వేర్వేరుగా స్కూల్స్ ఏర్పాటు చేయటంతోపాటు, ఉత్తీర్ణతలోనూ మెరుగైన ఫలితాలు సాధించటంతో గురుకులాల్లో అడ్మిషన్లకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఖాళీలు లేకపోవటంతో విద్యార్థుల తల్లిందండ్రులు రికమండేషన్ లేఖలతో జిల్లా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ గురుకులాలు 21 ఉన్నాయి. వాటిల్లో తాడికొండ, అడవితక్కెళ్లపాడు, చుండూరు, నిజాంపట్నం, కారంపూడి, అచ్చంపేట, గురుజాల, యడ్లపాడు, సత్తెనపల్లిలో బాలుర గురుకులాలు ఉన్నాయి. కాకుమాను, బాపట్ల, రేపల్లె, నరసాయపాలెం, నార్త్ అద్దంకి, నాగులపాలెం, యద్దనపూడి, రామకృష్ణాపురం, విపి సౌత్, ఉప్పలపాడు, అమరావతి, వినుకొండలో బాలికల విద్యాలయాలు ఉన్నాయి. వీటిల్లో ఒక్కొక్క స్కూల్లో 480 నుంచి 640 వరకూ సీట్లున్నాయి. ఈ ఏడాది అన్ని ఖాళీలు భర్తీ అయినట్లు అధికారులు చెబుతున్నారు. ఇంటర్‌లో కూడా అడ్మిషన్లు బాగానే అయినట్లు చెబుతున్నారు.

అడ్మిషన్ల కోసం డిసిఒ కార్యాలయానికి వచ్చిన తల్లిదండ్రులు

మెరిట్ ప్రాతిపదికన సీట్లిచ్చాం

గురుకులాల్లో ఈ ఏడాది సీట్లు దాదాపుగా అయిపోయాయి. మెరిట్ ప్రాతిపదికనే సీట్లు కేటాయించాం. ఇంకా అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులు వస్తున్నారు. అవకాశం ఉన్నంత వరకూ వారికి అడ్మిషన్లు ఇవ్వటానికి ప్రయత్నిస్తున్నాం. ఎక్కడెక్కడ సీట్లు మిగిలాయో చూసి, అక్కడ కేటాయించటానికి చర్యలు తీసుకుంటున్నాము.

కె.పద్మజ, జిల్లా కోఆర్డినేటర్

రామకృష్ణాపురం, అమరావతి, బాపట్ల వంటి కొన్ని విద్యా సంస్థలకు డిమాండ్

▸ 2లో

వార్తలు లోపలి పేజీల్లో

సత్తెనపల్లిలో గుంటూరు-మాచర్ల రహదారిపై ధర్నా చేస్తున్న అఖిలపక్ష పార్టీలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై రూ.25 వేల కోట్ల భారం

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఆందోళనలు

పెదనందిపాడులో కరెంటు బిల్లులను దహనం చేస్తున్న పాశం రామారావు తదితరులు

పాలనలో తెలుగుకు ప్రాధాన్యం ఇవ్వండి

అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు

8

రూ.4 లక్షల పత్తి విత్తనాలు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు బుధవారం పల్నాడు జిల్లా క్రోసూరు, అచ్చంపేట మండలాల్లోని పలు విత్తన దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. 3 దుకాణాల్లో అనుమతులు లేకుండా అమ్ముతున్న పత్తి విత్తనాలను గుర్తించి రూ.4.35 లక్షల విలువైన 242 కిలోల విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు డీలర్లపై కేసులు నమోదు చేశారు. సంబంధిత విత్తనాలు విక్రయించరాదని నోటీసులిచ్చారు. తనిఖీల్లో వ్యవసాయ శాఖాధికారి వాసంతి, సబ్‌ఇన్‌స్పెక్టర్ రామచంద్రయ్య పాల్గొన్నారు.

గంజాయి ముఠా గుట్టురట్టు

పోలీసుల అదుపులో ఆరుగురు - 14 కిలోల సరుకు స్వాధీనం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా కరస్పాండెంట్

గంజాయిని అమ్ముతున్న ఆరుగుర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 14 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతోపాటు కారును సీజ్ చేశారు. ఈ మేరకు ఎస్పీ కార్యాలయంలో బుధవారం వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, డీఎస్పీ కెవి మహేష్ పర్యవేక్షణలో టూటౌన్ సిఐ వీరేంద్రబాబు

▸ 2లో

రాజధానిలో పాఠశాలలు, ఆస్పత్రులు

- ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణానికి ముందే మౌలిక వసతులు
- రూ. ఎనిమిది కోట్లు కేటాయించిన ప్రభుత్వం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధాని గ్రామాల్లో ఆర్-5 జోన్, ఎస్-3 జోన్లలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50,793 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి వేగంగా అడుగులేస్తోంది. అంతేగాక ఇళ్ల నిర్మాణానికి ముందే ఈ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు సిఆర్‌డిఎ అధికారులు బుధవారం శ్రీకారం చుట్టారు. మంగళగిరి నియోజకవర్గం పరిధిలో ఫేజ్-1 కింద దాదాపు రూ.8 కోట్లు మంజూరయ్యాయి. వీటితో పాఠశాలలు, ప్రభుత్వ వైద్యశాలలు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. బేతపూడిలో ప్రాథమిక పాఠశాల, ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రూ.2.70 కోట్లతో నిర్మాణాలు చేపట్టారు. కృష్ణాయపాలెంలో ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి రూ.2.90 కోట్లతో పనులు ప్రారంభించారు. కురగల్లు, నవులూరు గ్రామాల్లో ఆస్పత్రుల నిర్మాణానికి ఒక్కో గ్రామానికి రూ.1.20 కోట్ల చొప్పున రూ.2.40 కోట్లు కేటాయించారు. ఈ మేరకు సంబంధిత స్థలాల్లో జంగిల్ క్లియరెన్సు, ఇతర పనులు ప్రారంభించారు.

మరోవైపు రాజధాని అమరావతి పరిధిలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50,793

▸ 2లో

బేతపూడిలో పనులను ప్రారంభిస్తున్న అధికారులు

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు, రైతులు

రేపటి ధర్నా జయప్రదం కోసం పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి - నకరికల్లు

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులన్ని ప్రభుత్వం ఆదుకోకుండా మీనమేషాలు లెక్కిస్తోందని రైతు సంఘం నాయకులు జి.పిచ్చారావు విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం విజయవాడలోని ధర్నాచౌక్‌లో శుక్రవారం నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని మండలలోని పలు ప్రాంతాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించా రు. ధర్నాకు రైతులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

రాజధానిలో పాఠశాలలు, ఆస్పత్రులు

(మొదటి పేజీ తరువాయి)

మంది పేదలకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి జులై 8న సిఎం జగన్ శంకుస్థాపన చేయనున్నారు. గతనెల 26న ఇళ్ల పట్టాల పంపిణీని సిఎం జగన్ తుళ్లూరు మండలం వెంకటపాలెంలో ప్రారంభించారు. గత నెల రోజులుగా పట్టాల పంపిణీ కొనసాగుతోంది. ఇంకా ఐదువేల మందికి పట్టాలు పంపిణీ చేయాల్సి ఉందని తెలిసింది. వారంలోగా పట్టాల పంపిణీని పూర్తి చేయాలని సిఎం జగన్ ఆదేశించగా నెల రోజుల్లో 45 వేల మందికి పట్టాలు పంపిణీ చేశారు.

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రాజధానిలో 40వేల మందికి ఇళ్లను మంజూరు చేసింది. సిఆర్‌డిఎ పరిధిలోని ఆర్-5 జోన్‌తో పాటు గృహనిర్మాణాలకు కేటాయించిన ఎస్-3జోన్‌లో కూడా భూములలో పేదలకు ఇళ స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం మొత్తం 25 లేవుట్లలో 50,793 మందికి స్థలాలు కేటాయించారు. తొలి దశలో 40 వేల మందికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించనున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం చురుగ్గా ఏర్పాట్లును చేస్తోంది.

మరోవైపు ఇళ్ల నిర్మాణానికి సంబంధించి జగనన్న కాలనీల్లో మాదిరిగానే వాలంటీర్ల ద్వారా గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్ధిదారులకు మూడు ఆప్షన్లు ఇచ్చారు. మొదటి ఆప్షన్‌లో సొంతంగా ఇల్లు కట్టుకుంటే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో విడతల వారీగా రూ.1.80 లక్షలు జమచేస్తారు. రెండో ఆప్షన్‌గా ఇంటి నిర్మాణానికి కావాల్సిన మెటీరియల్ అందించడంతో పాటు కూలీల ఖర్చును బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్టు అధికారులు తెలిపారు. మూడో ఆప్షన్‌గా ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వడంగా పేర్కొన్నారు. అయితే దాదాపు 70 శాతం మంది లబ్ధిదారులు మూడో ఆప్షన్‌కు మొగ్గు చూపారు.

గురుకులాల్లో సీట్లు ని(ఫి)ల్

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువగా ఉంటుంది. గురుకులాల్లో ఖాళీలు లేకపోవటంతో తమ పిల్లలకూ సీట్లు ఇవ్వాలని కోరుతూ తల్లిదండ్రులు గుంటూరులోని గురుకులాల జిల్లా సమన్వయకర్త కార్యాలయానికి ప్రతి రోజూ పెద్ద సంఖ్యలో వస్తున్నారు. రోజూ వందల మంది అర్జీలు అందచేస్తున్నారు. కొందరైతే ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, మంత్రుల సిఫార్సుల లేఖలు సైతం తీసుకురావటం గమనార్హం. దీంతో కొన్ని విద్యా సంస్థల్లో మిగిలిపోయిన కొద్దిపాటి సీట్ల కేటాయింపునకు పాఠశాల స్థాయిలో అడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. సిఫార్సు లేఖలతో వచ్చిన వారికి సీట్లు కేటాయించలేక సతమతం అవుతున్నారు. ఖాళీలుంటే పిలుస్తామని అధికారులు చెప్పి పంపిస్తున్నారు.

రేపు కారెంపూడికి కలెక్టర్

ప్రజాశక్తి - కారెంపూడి : మండల కేంద్రమైన కారెంపూడి నల్లమల అటవీ ప్రాంతంలో కోటి విత్తనాలు నాటే కార్యక్రమానికి పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కారెంపూడికి శుక్రవారం వస్తారని తహశీల్దార్ శ్రీనివాస యాదవ్ బుధవారం తెలిపారు.

తండా వాసులకు అటవీ భూముల పాస్‌పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా కరస్పాండెంట్/నకరికల్లు

అన్ని వర్గాల సంక్షేమమే వైసిపి లక్ష్యమని నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. నకరికల్లు పరిధి శివాపురం తండాలో నివాసితులకు అటవీ శాఖ భూములు, ప్లాట్లను బుధవారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడుతున్నారని చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని పేద ప్రజలంతా మెరుగైన జీవనాన్ని గడపాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అటవీ శాఖ భూములు, ప్లాట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రజా ప్రతినిధుల సహకారం మరింత అవసరమన్నారు. అనంతరం తండా వాసులకు (ఆర్ఒ ఎఫ్ఆర్) అటవీ శాఖ భూములను వ్యవసాయ సాగు కోసం, నివాస గృహాల నిమిత్తం మంత్రి పంపిణీ చేశారు. ఆర్‌డిఒ రాజకుమారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి దుర్గాబాయి, డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీ సభలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

జిల్లా కలెక్టర్‌కు ఉద్యోగ సంఘాల అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్‌లు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిన ఏపథ్యంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డిని ఎపి జెఎసి అమరావతి, ఎపిఆర్ఎస్ఎ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ మేరకు కలెక్టర్‌ను ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి శాలువా కప్పి, బొకే అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి జిల్లా కలెక్టర్ ఉద్యోగులకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నారని, ఉద్యోగుల గ్రీవెన్స్‌కు జిల్లా కలెక్టర్ ఆద్యులని కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులంతా ఐక్యతతో ప్రజలకు సేవలందించాలని సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండే ఉద్యోగులకు ఏ సమయంలోనైనా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్ఎస్ఎ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, ఎపి జెఎసి అమరావతి జనరల్ సెక్రెటరీ కిరణ్‌కుమార్, గుంటూరు డివిజన్ సెక్రెటరీ వెంకట్రావు, సిటీ యూనిట్ సెక్రెటరీ బాలాజీ, విఆర్ఓల సంఘం సెక్రెటరీ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను అభినందిస్తున్న సంఘాల నాయకులు

కొంత విస్తీర్ణంలో అయిన చిరు ధాన్యాల సాగు

రైతులకు పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి సూచన - నూరుశాతం రాయితీపై విత్తనాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వచ్చే చిరుధాన్యాలను సాగు చేయాలని రైతులకు పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ.మురళి సూచించారు. జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం క్రింద చిరు ధాన్యాలు సాగు, కంది పంట సాగు విస్తీర్ణం పెంపుపై మండలంలోని ధూళిపాళ్లలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులందరూ తమకున్న కొంత భూమిలో మంచి పోషక విలువలు అందిస్తున్న చిరు ధాన్యాలైన రాగులు, కొర్రలు, సామలు, వరిగలు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ పంటలకు పెట్టుబడి తక్కువని, తక్కువ కాలంలో పంట చేతికి వస్తుందని చెప్పారు. రైతులు తమ మొత్తం విస్తీర్ణంలో కొంతైనా వీటిని సాగుచేసి తమ కుటుంబ అవసరాలకు వినియోగించుకోవడంతోపాటు ఇతరులకూ అందించాలని సూచించారు. పత్తి పంటలో మిశ్రమ పంటగా లేదా పత్తి పంట చుట్టూ కంచె పంటగా కందిని సాగు చేసుకోవాలన్నారు. అనంతరం నూరు శాతం రాయితీపై కంది, రాగుల విత్తనాలను రైతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ కార్యాలయం ఎడిఎ సిహెచ్ రవికుమార్ సత్తెనపల్లి ఇన్‌ఛార్జి ఎడిఎ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిరుధాన్యాలు పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మురళి

ఎంతోమందికి బంగారు భవితనిచ్చిన ఎస్‌కెవిఆర్ కాలేజీ

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని మాచర్ల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఎంతో చరిత్ర కలిగిన విద్యా సంస్థ అని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో బుధవారం ఉదయం పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ కల్పించిన విద్యా సంస్థ ఎస్‌కెబిఆర్ ప్రభుత్వ కాలేజి అని చెప్పారు. మాచర్ల ప్రభుత్వ కాలేజికి పిడుగురాళ్ల, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం తదితర దూర ప్రాంతాల నుండి విద్యార్థులు వచ్చేవారని తెలిపారు. 1970ల నుండి ఇక్కడ ఉన్నత విద్య అందుబాటులో ఉందని అన్నారు. ఈ కాలేజీ అభివృద్ధికి ఇక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరారు. చాలా కాలం తర్వాత ఎంతో మంది మిత్రులు కలుసుకోవటం సంతోషంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారి, జిల్లా వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కోండారెడ్డి, డాక్టరు సుబ్బారావు, రిటైర్డు డిప్యూటి డిఇఒ రామక్రిష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డొక్కా మాణిక్యవరప్రసాద్

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి : రూరల్ గ్రామం కఠెవరం ఎంపిపి ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు బుధవారం స్టేషనరీ పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన కె.శివరామకృష్ణ, శివలీల దంపతులు విద్యార్థులకు అందిం చేందుకు సిద్ధం చేసిన పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లను ప్రధానోపాధ్యా యిని ఎ.శారద చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమయ్యాయని, విద్యార్థులకు ప్రోత్సహించేందుకు కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పివి అంకినీడు ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి ముఠా గుట్టురట్టు

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఎస్.ఐ రహంతుల్లా, సిబ్బంది తనిఖీలు చేపట్టారు. నరసరావుపేట పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన ముత్తుపాటి అమర్, చిలకలూరిపేట మండలం కోమటినేనివారిపాలేనికి చెందిన మర్రి చిన్నకోటేశ్వరరావు, యడ్లపాడు మండలం తిమ్మాపురానికి చెందిన జంగా నరేంద్ర, వాసిమల్ల జాషువా డానియేల్, విశాఖ జిల్లా నక్కపల్లికి చెందిన నెమలి వీరబాబు, విశాఖ జిల్లా మాడుగుల మండలం నుర్మతి పంచాయతీకి చెందిన వాంకుడోత్ బాలాజీ నాయక్‌ను అదుపులోకి తీసుకున్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో విస్తృత సోదాలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని పోలీస్ అధికారులను పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశించారు. లాడ్జిల్లో అనుమానిత వ్యక్తుల వివరాలను పోలీసులకు తెలపాలన్నారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లపై నిఘా పెట్టామని, నాటు సారాయి తాయారు చేసి అమ్ముతున్న 17 మందిపై పీడీ యాక్టు అమలు చేసి జైలకు పంపించడం వల్ల నాటు సారాను జిల్లాలో నిర్మూలించామని చెప్పారు. రెండ్రోజుల క్రితం గంజాయి అమ్ముతూ 3 కేసులు ఉన్న దుర్గి మండలానికి చెందిన మహిళపై పీడీ యాక్ట్ అమలు చేసి జైలుకు పంపిచినట్లు తెలిపారు. మత్తుపదార్థాలకు అలవాటుపడిన వారిని గుర్తించి, డి-అడిక్షన్ సెంటర్లలో కౌన్సెలింగ్ ఇప్పించడం, అక్రమరవాణా, విక్రయాలు చేసే వారిలో పరివర్తన కార్యక్రమం ద్వారా మార్పు తేవడం వంటి చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు తెలిపారు. గంజాయి విక్రేతలను అదుపులోకి తీసుకున్న పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

జెడ్పీ నిధులతో ముమ్మరంగా డొంక రోడ్ పనులు

ప్రజాశక్తి-బెల్లంకొండ

ఉమ్మడిగుంటూరు జిల్లా జెడ్పీ చైర్మన్ హెని క్రిస్టీనా ఆదేశాల తో బెల్లంకొండ మండలం చంద్రాజు పాలెం గ్రామములో రెండు డొంక రోడ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని జెడ్పీటీసీ సభ్యులు గాదె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నంబూరి శంకర్రావు ,ఎంపి శ్రీ లావు శ్రీకష్ణ దేవరాయలు దష్టికి చంద్రాజుపాలెం గ్రామ రైతులు,రైతు కూలీలు వ్యవసాయ పనులు నిమిత్తం వెళ్లేందుకు సరైన రోడ్లు లేక,ముళ్ళ పొదలతో నిండిన, గుంతలు మాయమైన డొంక రోడ్ల తో పడుతున్న ఇబ్బందులు అవస్థలను తీసికొని వెళ్లగా వారి ఆదేశాలు మేరకు జిల్లా జెడ్పీ నిడులనుంది రూ 10.00 లక్షల అంచనా వ్యయంతో గ్రామంలో రెండు రోడ్లను పనులు ప్రారంభించి చేస్తున్నట్లు తెలిపారు. దీంతో సుమారు 400 మంది రైతుల కష్టాలు తీరినట్లు అవుతుందని పేర్కొన్నారు.రైతులు పండించిన పంటలను సైతం ఎన్నొవ్యయ ప్రయాసలు పడి ఇండ్లకు తెచ్చుకొనే పరిస్థితి వుండదని తెలిపారు నిధులు మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే నంబూరి శంకర్రావు , ఎంపి లావు శ్రీకష్ణ దేవరాయలు కి జెడ్పీ చైర్మన్ హేని క్రిస్టినా కి కతజ్ఞతలు తెలిపారు.

ట్రై సైకిల్ పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని కొత్తపేటకు చెందిన బి రత్తయ్యకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో బుధవారం మంగళగిరి టిడిపి నాయకులు ట్రై సైకిల్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, ఆర్ నరేంద్ర, వాకా మాధవరావు పాల్గొన్నారు.

కెఎల్ యును సందర్శించిన జపాన్ బృందం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులకు తమ ఐటి కంపెనీలలో ఉద్యోగాలను కల్పించడానికి జపాన్ కు చెందిన జిఐటి కన్సల్టెన్సీ మానవ వనరుల విభాగానికి చెందిన కార్పొరేషన్ (జపాన్ బేస్డ్ కంపెనీ) ప్రతినిధులు బుదవారం వడ్డేశ్వరంలోని కెఎల్ వర్శిటీ గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ ను సందర్శించారు. మానవ వనరుల ముఖ్య అధికారి యుజిసెకగుచి, సెలక్టింగ్ కమిటీ సభ్యులు టకుయకగొటని, హెనొక కటొ లతో పాటు చెన్నైకు చెందిన సెంథిల్ సెల్లప్పన్ అనే జపాన్ ప్రతినిధులు వర్శిటీలోని ప్లేస్‌మెంట్స్ , అకడమిక్ టీమ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగాల కల్పనల డీన్ డాక్టర్ ఎన్.బివి.ప్రసాద్ మాట్లాడుతూ కెఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు జపాన్ లో ఉన్న తమ ఐటి కంపెనీలో ఉద్యోగాలను కల్పించడం కోసం జపాన్ ప్రతినిధులు తమ వర్శిటీ క్యాంపస్ కు వచ్చినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్ మాట్లాడుతూ తమ విద్యార్థులకు ఆకర్షణీయమైన జీతంతో పాటు పలు రాయతీలను ఇవ్వడానికి కంపెనీ వారు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. కెఎల్ యు లో జపాన్ భాషను నేర్చుకుని విద్యార్థులతో జపాన్ భాషలో ముచ్చటించిన జపాన్ ప్రతినిధులు సంతత్పి వ్యక్తం చేశారన్నారు. అనంతరం వారు విద్యార్థులతో సమావేశమై జపాన్‌లో ఉద్యోగ వివరాలు, జపాన్‌లో కెరీర్ అవకాశాలు, పని సంస్కృతి గురించి విద్యార్థులతో సంభాషించినట్లు తెలిపారు.కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో విసి డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జపాన్ ఐటి కన్సల్టెన్సీ మానవ వనరుల ముఖ్య అధికారి యుజిసెక గుచి ని సత్కరిస్తున్న ప్రో విసి డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్

తండ్రి, తనయులకు జీవిత ఖైదు

ప్రజాశక్తి - రెంటచింతల: పొలం గట్ల విషయంలో వివాదాన్ని పరిష్కరించే నిమి త్తం వెళ్లిన ఒ వ్యక్తిని తండ్రి, తనయులు తీవ్రంగా గాయ పరచగా, అనంతరం చికిత్స పొందుతూ గాయపడిన వ్యక్తి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి తండ్రి. తనయులకు జీవితఖైదు, రెండు వేల జరిమానా విధిస్తూ పదో అదనపు జిల్లా జడ్జి జి వెంకటేశ్వర్లు తీర్పునిచ్చారు. వివ రాల ప్రకారం.. రెంటచింతలకు చెందిన శ్యామల రాజ శేఖరరెడ్డికి చెందిన పొలం గట్ల విషయంలో దొరసాల కొండారెడ్డి, అతని కుమారుడు శ్రీనివాసరెడ్డి, అశోక్‌రెడ్డిలను ప్రశ్నించారు. ఈ విషయంపై మాటామాటా పెరగడంతో రాజశేఖర్‌రెడ్డిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. చికిత్స పొందుతుండగా మృతి చెందాడు. పేరు సీతారెడ్డి ఫిర్యాదు. మేరకు అప్పట్లో కేసు నమోదు చేశారు. ఈ ఘటన ఫిబ్రవరి 27, 2017న జరిగింది. ఏపీపీగా నాగిరెడ్డి వ్యవ హరిం చారు. బుధవారం నిందితులను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

పీవీ నరసింహారావు కు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 102 వ జయంతి సందర్భంగా బుధవారం మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నరసింహ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ సలీం మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రూరల్ పార్టీ అధ్యక్షులు కె.కృష్ణారావు, గోలి సాంబ శివరావు, జి అర్జున్ రావు, డి.మోహన్‌రావు, ఆర్.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. **తెనాలి:** స్థానిక బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక స్వరాజ్ థియేటర్ కూడలిలోని పి.వి నరశింహారావు విగ్రహానికి తొలుత నివాళులర్పించిన అనంతరం బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ యనమద్ర సాయి సురేష్ మాట్లాడారు.

గణిత ఉపాధ్యాయుని అభినందించిన ఎంఇఒ

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

విద్యార్థులకు గణితం సులభవంతంగా నేర్చుకోనే విధంగా బోధించాలని మండల విద్యాశాఖ అధికారి ఆర్. శోభా చంద్ తెలిపారు. స్థానిక నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సబ్జెక్ట్ కాంప్లెక్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల అబివృద్ధిలో గణిత ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైందని అన్నారు . మం డల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల మామిళ్ళపల్లి నందు స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ గా పనిచేస్తు ఈ విద్యా సంవత్సరంలో నూతన పాఠ్యపుస్తకాలు తొమ్మిదవ తరగతి ఏడవ తరగతి గణిత పాఠ్యపుస్తకాలు రచనలో పాల్గొన్న సిహెచ్ రమేష్ ను అభినందించారు. గతంలోనే మూడు, ఆరు, ఏడవ పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్ లు అందించారన్నారు.

స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

దువ్వూరి ఏసు రాజు తండ్రి దేవిడ్ జాన్(లేట్) అను నేను పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, మాచర్ల నివాసినైయున్నాను. అయితే గుంటూరు జిల్లా, గుంటూరు నగరంలోని కొరటిపాడు ఏరియాలో నేను హక్కుదారుడిగా ఉన్న **సర్వే నెం.107లో D No:6817/1994**గా గల **261.77** గజాల స్థలానికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు రెండు నెలల క్రితం మా ఇంటికి పెయింటింగ్ వేస్తున్న సమయంలో కనిపించకుండా పోయినవి. ఎంత వెతికినను కనబడటం లేదు. నాకు సంబంధించిన డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినయెడల **8500794445** నెంబర్ కు తెలియజేయగలరు.

IN THE COURT OF THE ADDL.SENIOR CIVIL JUDGE:TENALI
I.A.161/2023 in O.S.220/2010

Between:
Rachabattuni Krishna Murthy ...Petitioner/Plaintiff
and
Rachabattuni Veera Raghavamma and Others, ...Respondents/Defendants

Notice to R6

Rachabattuni Rama Rao
S/o.Late Anjaneyulu, Door No.7-5-56,
Jayasree Apartments, Plot No.52,
Prakasam Road, Ganganammapet, Tenali.

Please take notice that the above petitioner/Plaintiff filed the above petition to re-open the suit and others reliefs. You are avading take notices. Hence, the Hon'ble Court ordered to issue notice in this paper. The said petition I.A.161/2023 is posted to 17-07-2023 at 10-30A.M. for your appearance either in person or through an advocate. Failing which the matter will be decided exparty.

K.S.Chandramouleswara Rao,
K.Geetha Madhavi,
Advocates, Tenali.

In The Court of The PRL Junior Civil Judge,Tenali
O.S.111/23

Between:
Vemuri Girija Devi ...Plaintiff
Vs
Talluri Vara Kumari &others ...Defendants
D2: Talluri Ravi Kiran S/o Late Jakraiah
D3: Talluri Ravi Teja S/o Late Jakraiah
H.No.20-36-211, Chinaravuru Church Road, Tenali.

Please take notice that the above Plaintiff filed the above suit against you. You are Avaiding to take Summons. Hence the Hon'ble Court orderd to issue summons through this paper. The said suit is posted to 24-07-2023 for your appearance at 10-30A.M is person or through an Advocate. Failing which the matter will be decided exparty.

Adj:24-07-2023

K.S.Chandramouleswara Rao,
K.Geetha Madhavi,
Advocates, Tenali.

జానపాడులో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మండలంలోని జానపద గ్రామంలో ఎస్సీ కాలనీవాసుల 30 ఏళ్ల నాటి కలను 30 రోజుల్లో తీర్చమని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి అన్నారు. మండలంలోని జానపాడు గ్రామంలో బుధవారం గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మూడో రోజు నిర్వహించారు.

మత్స్యకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - విజయపురిసౌత్: స్థానిక డౌన్ మార్కెట్ లో ఇటీవల మత్స్యకారుడు చోడి పల్లి దుర్గయ్య (65) అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం కనకదుర్గా ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కారే ముసలయ్య ఆధ్వర్యంలో మృతుని భార్య లక్ష్మమ్మకు రూ.5 వేలను మట్టి ఖర్చుల నిమిత్తం సొసైటీ తరపున అందజేశారు.మృతుడి కుటుం బానికి సొసైటీ తరపున అండగా ఉంటామని చెప్పారు. సొసైటీ సభ్యులు యజ్జల శ్రీను,ఆనంద్,పూరి పాల్గొన్నారు.

'దుష్ప్రచారం చేస్తే ఊరుకోం'

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్: హత్యా రాజకీయాలు చీకటి వ్యాపారాలకు మారుపేరుగా ఉన్న టిడిపి నాయకులు రాజకీయలబ్ధి కోసమే వైసిపి నాయకులపై దుష్ప్రచా రానికి తెర తీశారని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు దుయ్యబట్టారు. స్థానిక వైఎస్‌ఆర్సిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్ యార్డ్ లో ఉద్యోగి షేక్ హుస్సేన్ బాషా ఉద్యోగ నిర్వహణలో ఉండగా రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన విషయాన్ని హత్యగా చిత్రీకరించి పచ్చ మీడియా ద్వారా రాద్ధాంతం చేసి స్థానిక ఎమ్మెల్యేను వైసిపి నాయకులకు దాన్ని అంటగట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.

'దోస్త్' అధ్యక్షుని ఇంట్లో దొంగతనం

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలో మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ అధ్యక్షుడు మిక్కిలినేని గాంధీ ఇంటిలో దొంగతనం జరిగినది .హైదరాబాద్‌లో ఉన్న ఆయన కుమార్తెకు ఇటీవల శాస్త్ర చికిత్స జరుగుగా కుటుంబ సమేతంగా పది రోజుల క్రితం ఆయన హైదరాబాదు వెళ్లారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగలు కిటికీ ఫ్రేమ్ పగలగొట్టి ఇంట్లో ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. ఇది గ్రహించిన పనిమనిషి సమాచారం ఆయన స్నేహితులకు చేరవేసింది. బుధవారం ఆయన హైదరాబాద్ నుంచి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు బంగారు చైను. మూడు జతల వెండి పట్టీలు. కొంత నగదు దొంగలించినట్లు తెలిపారు. గుంటూరు నుండి వచ్చిన క్లూస్ టీం ఆధారాలు సేకరించినది. దుగ్గిరాల ఎస్సై ఏ శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 35,566
మిర్చి ఎగుమతి	: 34,660
మిర్చి నిల్వ	: 13,978

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 23,000
నెం.5	9,500 - 20,500
273	10,200 - 21,500
341	10,000 - 22,000
4884	14,000 - 18,000
సూపర్ 10	18,000 - 22,000
నాన్ ఎసి	
తేజ	9,000 - 24,600
బడిగి	10,000 - 25,600
దేవనూరు డీలక్స్	13,000 - 19,000
తాలుకాయలు	5,000 -14,000
ఎసి	
334	10,000 - 22,000
నెం.5	14,500 -19,000
341	14,000 - 21,500
4884	14,000 - 19,500
తేజ	12,700 - 24,600
బడిగి	14,000 - 23,000
తాలుకాయలు	8,000 -13,000

IN THE COURT OF THE ADDL.SENIOR CIVIL JUDGE:TENALI
I.A.162/2023 in O.S.220/2010

Between:
Rachabattuni Krishna Murthy ...Petitioner/Plaintiff
and
Rachabattuni Veera Raghavamma and Others, ...Respondents/Defendants

Notice to R6

Rachabattuni Rama Rao
S/o.Late Anjaneyulu, Door No.7-5-56,
Jayasree Apartments, Plot No.52,
Prakasam Road, Ganganammapet, Tenali.

Please take notice that the above petitioner/Plaintiff filed the above petition to re-call PW-4 in the suit and others reliefs. You are avading take notices. Hence, the Hon'ble Court ordered to issue notice in this paper. The said petition I.A.162/2023 is posted to 17-07-2023 at 10-30A.M. for your appearance either in person or through an advocate. Failing which the matter will be decided exparty.

K.S.Chandramouleswara Rao,
K.Geetha Madhavi,
Advocates, Tenali.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు పత్రికా ప్రకటన
3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలులో

O.S No.1002/2021

Between
వెన్నపూస శ్రీనివాసరెడ్డి ...... వాది
And
దుంపా శ్రీనివాసరెడ్డి మరియు ఇతరులు ...ప్రతివాదులు

To
D12). తన్నీరు శ్రీలక్ష్మి
భర్త కోటేశ్వరరావు
వయస్సు 28, హిందూ,గృహిణి, D.No.3-28-235,
5వ లైన్, పెద్దచెరువు, నరసరావుపేట టౌన్,
గుంటూరు జిల్లా..

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై దావాలో 12 వ ప్రతివాది అయిన మీకు పలుమార్లు దావా నోటీసులు పంపిననూ జారీ కానందున మీకు నోటీసు మరియు మీ హాజరు నిమిత్తమై పై కోర్టు వారు తే. 13-07-2023 ది కి పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ కొరకు ఆర్డరు వేసియున్నారు. కావున తే. 13-07-2023 దిన మీరు స్వయంగా గాని మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి పైకేసు విషయమై మీకేవేని ఆక్షేపణలు ఉన్నయడల కోర్టు వారికి తెలియ జేసుకొనగలరు. లేనియడల కోర్టువారు పై దావాను మీ పరోక్షములో విచారించి తగు తీర్మానము చేయుదు రని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేది 13.07.2023
ఉదయం 10.30 గంటలకు.. **ఇట్లు**

విరిగినేని నరసింహారావు
J.మాధురి, K. ప్రమీలారాణి
K. పద్మాకర్, S.మమత, K. సురేష్
పిటిషనర్ తరపు న్యాయవాదులు, ఒంగోలు.

మెగా చెక్కును అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

పల్నాడు జిల్లాకు రూ.243.64 కోట్ల అమ్మఒడి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా కరస్పాండెంట్

అమ్మఒడి నాలుగో విడత కింద పల్నాడు జిల్లాలో 1,87,417 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.243 కోట్ల 64 లక్షల 61 వేలు జమైనట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. నగదు జమను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం ప్రాంతంలో బుధవారం ప్రారంభించగా స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి వర్చువల్‌గా కలెక్టర్‌తోపాటు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదార్లకు మెగా చెక్కును అందించారు. కార్యక్రమంలో డిఇఒ శామ్యూల్, ఇతర అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్థిక అంశాలపై విద్యార్థి దశ నుండే పట్టు అవసరం

ఆర్థిక అంశాలపై బాల్యం, విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన ఆర్థిక సమీకృత, అభివృద్ధి విభాగం (ఎఫ్ఐడిడీ) నేతత్వంలో స్థానిక శంకరభారతిపురం జెడ్‌పి పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి స్కూల్ క్విజ్ పోటీ పరీక్షను కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించే క్విజ్ పోటీల్లో జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఆర్థిక అంశాలపై పట్టుంటే క్విజ్ పోటీలతో పాటూ జీవితంలోనూ విజయం సాధించగలరన్నారు. కార్యక్రమంలో డిఇఒ శామ్యూల్, ఎల్‌డిఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ సర్వేయర్‌పై చర్యల కోసం ధర్నా

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని వెన్నపూస వాగు కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణ పనులకు కారకులైన మున్సిపల్ సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. వెన్నపూస కాలనీలోని సర్వేనంబర్ 333 లో 4.18 ఎకరాల ప్రభుత్వ భూమిని 2005లో భూ పోరాటంలో భాగంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలు ఆక్రమించుకొని నివాసం ఉంటున్నారని, దానిలో రెండు సెంట్ల స్థలంలో రంజాన్‌బి నివాసం ఉంటున్నారని తెలిపారు. సర్వేనెంబర్ 329లో 26 ఎకరాలు ఉండగా వైసిపి నాయకుడు పిడతల దేవదాసు ఆధ్వర్యంలో పిడతల అన్నబాబుకు రెండు సెంట్లు ఉన్నట్లు వినుకొండ టౌన్ సర్వేయర్ శ్రీనివాసరావు ధ్రువపత్రం ఇచ్చారని, దింతోపాటు పిడతల వెంకటరత్నంకు మరో రెండు సెంట్లు ఉన్నట్లు నకిలీ పత్రాలు సృష్టించారని తెలిపారు. వీటిని ఆధారంగా వారు రంజాన్‌బిపై దౌర్జన్యం చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ భూమికి నకిలీ ధ్రువపత్రం ఇచ్చిన సర్వేయర్ శ్రీనివాసరావును విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్ సైతం అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. ధర్నాలో జిల్లా నాయకులు కె.హనుమంతరెడ్డి, పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు తిరుమల లక్ష్మి, నాసర్‌బీ, మునివెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై రూ.25 వేల కోట్ల భారం

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా

సత్తెనపల్లిలో ధర్నా అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు. మాచర్లలో సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు నాయక్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వివిధ ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలను వేస్తున్న ప్రభుత్వం వాటిని వెంటనే రద్దు చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం గుంటూరు-మాచర్ల రహదారిపై ఆందోళన చేపట్టారు. అనంతర తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహశీల్దార్ సురేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.25 వేల కోట్ల భారాలను ప్రజలపై మోపిందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నాయన్నారు. గతంలో రెండు మూడేళ్లకు విద్యుత్ చార్జీలు పెంచేవారని, ఇప్పుడు కరెంటు బిల్లుతోపాటు ఫిక్స్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, సర్ ఛార్జీలు విద్యుత్ సుంకం, సర్దుబాటు ఛార్జీలు అంటూ జనాల్ని పీల్చి పిప్పి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, పట్టణ, మండల కార్యదర్శులు డి.విమల, పి.మహేష్, కాంగ్రెస్ నాయకులు చుక్కా చంద్రపాల్, దాసరి జ్ఞానరాజ్ పాల్, టిడిపి నాయకులు డి.శ్రీనివాసరావు, ఎ.నాగేశ్వరరావు, బి.చంద్రశేఖర్, జనసేన నాయకులు బి.అప్పారావు, కె.సాంబశివరావు, ఆర్.సుమన్ కుమార్, సిపిఐ నాయకులు ఎన్.వేణుగోపాల్, జైభీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు జె.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

డిఇ కార్యాలయం వద్ద రేపు ధర్నా

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు, కాంగ్రెస్ ఆధ్వర్యంలో డిఇ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని అఖిలపక్షం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానికి సిపిఎం కార్యాలయంలో బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ భారాలు వేయబోమని ఎన్నికలకు ముందు చెప్పిన జగన్ ఇప్పుడు అడ్డగోలుగా భారావు మోపుతున్నారని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలంతా కదలాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్, సిపిఐ నాయకులు బాబురావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వై.రామచంద్రరెడ్డి, సిపిఎం నాయకులు బి.మహేష్, వి.వెంకట్రావు, లక్ష్మయ్య, వెంకటరత్నం, మహేష్, సురేష్, శోభన్ కుమార్ పాల్గొన్నారు.

రేపు ప్రదర్శన, ధర్నా

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేస్తామని సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు ప్రదర్శన ప్రారంభం అవుతుందని, అనంతరం సబ్‌స్టేషన్ వద్దకు వెళ్లి ధర్నా చేస్తామని తెలిపారు. ఆందోళనలో ప్రజలంతా పాల్గొనాలని కోరారు.

వ్యవసాయ పరిరక్షణ కోసం ఒకటిన సదస్సు

ప్రజాశక్తి - యడ్లపాడు

'వ్యవసాయ రంగంపై కార్పొరేట్ల దాడి - ప్రతిఘటనలో వ్యవసాయ కార్మికుల పాత్ర' సదస్సు జయప్రదం కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండంలోని పలు ప్రాంతాల్లో బుధవారం బైక్ యాత్ర ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు యడ్లపాడులో నిర్వహిస్తున్న సందర్భంగా ఒకటో తేదీన సాయంత్రం ఐదు గంటలకు తహశీల్దార్ కార్యాలయం వద్ద సదస్సు జరుగుతుందన్నారు. సదస్సుకు రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు, రిటైర్డ్ ప్రొఫెసర్ వేణుగోపాలరావు, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలురైతు రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, వై.రాధాకృష్ణ హాజరవుతారని తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య అధ్యక్షతన నిర్వహించే సదస్సులో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, సిఐటియు మండల కార్యదర్శి తోకల కోటేశ్వరరావు పాల్గొంటారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల వ్యవసాయం రోజురోజుకీ దెబ్బతింటోందని, రైతులు, కూలీల ఆత్మహత్యలు పెరిగాయని చెప్పారు. వ్యవసాయ గిట్టుబాటు కాక లక్షలాది ఎకరాల భూమి సాగుకు దూరమై బీడవుతోందని అన్నారు. వ్యవసాయ కూలీల వలసలు నివారించాలన్న, రైతుల ఆత్మహత్యలు నివారించబడాలన్న, వ్యవసాయం రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాల కోసం పోరాడాల్సి ఉందని చెప్పారు. ఇందులో భాగంగా నిర్వహించే సదస్సులో అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రోశయ్య, జె.శంకర్రావు, ఎం.పద్మారావు పాల్గొన్నారు.

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధాన తప్పనిసరి

ప్రజాశక్తి - కారెంపూడి

ప్రతి గ్రామంలోనూ ఓటరు జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయాలని అధికారులు, సిబ్బందికి నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీరామచంద్రమూర్తి ఆదేశించారు. ఈ అంశమై కారంపూడి, దుర్గి మండలాల బూత్ లెవల్ ఆఫీసర్స్ (బిఎల్ఒ)తో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం సమీక్షించారు. కొత్తగా ఓటర్ నమోదును శరవేగంగా చేయాలని, ప్రతి ఓటర్‌కు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని చెప్పారు. ఒక్కొక్కరికి రెండుమూడు చోట్ల ఓట్లున్నట్లు రాజకీయ పార్టీల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, అందుకే ఆధార్ అనుసంధానాన్ని ఎన్నికల కమిషన్ చేపట్టిందని చెప్పారు. చనిపోయిన వారుంటే వారి పేర్లను తొలగించాలన్నారు. మార్పులు, చేర్పులు, సవరణలపై ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాస యాదవ్, డిప్యూటీ తహసిల్దార్ కీర్తి సుదాస్రవంతి, దుర్గి తహసిల్దార్ రమేష్ కుమార్, విఆర్ఒలు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

రేపటి మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

రైతు సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో శుక్రవారం నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు జి.బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రమైన ముప్పాళ్లలో బుధవారం ఆటో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకుఉ టి.అమరలింగేశ్వరరావు, సైదాఖాన్, ప్రకాశరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రైతు సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. రైతు సంఘంమండల కార్యదర్శి బి.నాగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడారు. ఎం.వెంకటేశ్వర్లు, నరసింహారావు, బి.వెంకటేశ్వర్లు, ఆచారి, పిచ్చయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయటంలో ప్రభుత్వం విఫల మైందని రైతు సంఘం మండల కార్యదర్శి మొక్కపాటి నరసింహారావు అన్నారు. మహాధర్నా జయప్రదం కోసం మండలంలోఆటో ప్రచారం నిర్వహించారు. కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ, నాయకులు పూర్ణచంద్రరావు, డి.అమూల్య పాల్గొన్నారు.

కరెంటు బిల్లులతో జనానికి షాక్

జిల్లాలో పలు చోట్ల నిరసన

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ :కరెంటు బిల్లులతో జనానికి షాక్ కొడుతుందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. గురువారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఫిక్సిడ్ చార్జీలు, అదనపు చార్జీలు, కస్టమర్ చార్జీలు, ట్రూ అప్ చార్జీలు సర్దుబాటు చార్జీలు పేరుతో రకకాలుగా ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తున్నదని పాశం రామారావు విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో అదానీ కంపెనీకి లాభాలు చేకూర్చేందుకు రూ.13 వేల కోట్లు ప్రజలపై భారాలు వేయటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. మోడీ ఆదేశాలకు లొంగిపోయిన జగన్ ప్రభుత్వం ఇక వంటగ్యాస్ ధరల మాదిరి ప్రతినెల కరెంటు చార్జీలు కూడా పెంచడానికి ఆదేశాలు ఇచ్చారన్నారు. అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు ఎక్కువయ్యాయని అన్నారు. 10 యూనిట్లు కాల్చుకున్న వారికి రూ.417 బిల్లు వస్తుందన్నారు. రానున్న కాలంలో స్మార్ట్ మీటర్లు తో మరో ముప్పు పొంచిఉన్నదని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి డి రమేష్‌బాబు, నాయకులు జంపని రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ పౌర సంక్షేమ సంఘం ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. చెంచుపేట ప్రజా సంఘాల కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడారు. ఎలక్ట్రిసిటీ ఏమండమెంట్ యాక్టును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 30న విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద జరిగే నిరసన జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం తెనాలి నగర కన్వీనర్ షేక్ హుస్సేన్ వలి, పి జోనేశ్, ఎం కామేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, భాస్కర్ చంద్, బి వెంకట్, శివ శంకరరావుపాల్గున్నారు.

ప్రజాశక్తి-గుంటూరు:ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై మోపుతున్న విద్యుత్ అదనపు భారాలు రద్దు చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం స్థానిక శంకర్ విలాస్ సెంటర్‌లో వివిధ పౌర సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ప్రైవేటు విద్యుత్ కంపెనీల నుండి కనీసం 10 శాతం విద్యుత్తు కొనుగోలు చేయాలని కేంద్రం విధించిన నిబంధనలతో అధిక చార్జీలు చెల్లించి విద్యుత్ కొనుగోలు చేసి, ఆయా భారాలు ప్రజలపై మోపుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ బొగ్గు కంపెనీలు తక్కువ ధరకు మంచి బొగ్గును అందజేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం అధిక ధర చెల్లించి విదేశీ బొగ్గు కొనుగోలు చేయడం ఎందుకని, ప్రజలపై ట్రూ అప్, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో భారాలు మోపటం ఎందుకని ప్రశ్నించారు? స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగంలోనే విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా ప్రజలపై మోపే అదనపు భారాలను తగ్గించవచ్చున్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ అపార్ట్మెంట్స్ అండ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఫాక్వా) కన్వీనర్ ఎల్.ఎస్.భారవి, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టడీసర్కిల్ కన్వీనర్ ఎస్.హనుమంత్ రెడ్డి, గుంటూరు పౌర సంఘాల సమాఖ్య కన్వీనర్ కె.నళినీకాంత్, లోక్ సత్తా నాయకులు సదాశివరావు, జి.వెంకట్రావు, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.చిష్తి, పి.ఎస్.శేఖరరెడ్డి, బి.ముత్యాలరావు, కట్లగుంట శ్రీనివాసరావు, ఆది నికల్సన్, షేక్ ఖాసీం వలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని కోరుతూ, ప్రజలపై విద్యుత్ భారాలను వేయటాన్ని నిరసిస్తూ బుధవారం దుగ్గిరాలలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ నిరసనలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ ఈనెల విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకుషాక్ కొట్టిందని, పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారని అన్నారు. ఎండలు మండిపోతునాయని విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలకు షాక్ ఇచ్చిందని తెలిపారు. అసలు వాడుకున్న బిల్లు కంటే ప్రభుత్వం వివిధ రూపాల్లో వేసిన చార్జీలు అధికంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, నాయకులు యన్. యోగేశ్వరరావు, వై.బ్రమేశ్వరరావు, అమ్మిరెడ్డి, కే .కోటయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు :కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు తలొగ్గి విద్యుత్ సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు రాయపూడి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లుగా సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి,సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావువు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెదనందిపాడు నిరసనలో మాట్లాడుతున్న పాశం రామారావు

గుంటూరులో నిరసన

దుగ్గిరాలలో

తెనాలిలో

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

విద్యుత్ భారాలపై రేపు నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు

గత పది సంవత్సరాలుగా వినియోగించిన విద్యుత్‌కు బిల్లులు చెల్లించినా, అదనపు చార్జీల పేరుతో ప్రస్తుత బిల్లులో కలిపి వసూలు చేయటాన్ని, స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన విరమించుకోవాలని కోరుతూ ఈనెల 30న ఉదయం 10 గంటలకు స్థానిక లిబర్టీ థియేటర్ వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపియం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ నగర కార్యదర్శులు కె.నళినీకాంత్, కోటా మాల్యాద్రి, ఎన్.వి.కృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం వారు బ్రాడీపేటలోని సిపియం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం గత సంవత్సరం విద్యుత్ ఛార్జీలు పెంచిందని, మళ్లీ ఇప్పుడు దొంగ చాటుగా అదనపు చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. రాబోయే వంద నెలల పాటు నెలకి రూ.120ల చొప్పున అదనపు భారం బిల్లులో వేయబోతున్నారని అన్నారు. ఈ భారాలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె శ్రీనివాసరావు, బి ముత్యాలరావులు పాల్గొన్నారు.

10, 11 తేదీల్లో అంగన్వాడీల నిరవధిక నిరసన

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు : అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూలై 10, 11 తేదీల్లో 36 గంటల పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరవధిక నిరసన కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి, ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ తెలియజేశారు. ఈమేరకు స్త్రీ, శివు సంక్షేమ శాఖ కార్యాలయ అధికారులకు యూనియన్ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు అదనంగా జీతాలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర సమస్యల పరిష్కారానికి ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.కావున నిరసనలో అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

డిసిఇబి కొత్త కార్యవర్గం నియామకం

కార్యవర్గాన్ని అభినందిస్తున్న డిఇఒ శైలజ

ప్రజాశక్తి-గుంటూరు

డిస్ట్రిక్ కామన్ ఎగ్జామినేషన్ బోరు (డిసిఇబి)కి నూతన కార్యవర్గం ఎంపికైంది. చైర్మన్‌గా డిఇఒ శైలజ, వైస్ చైర్మన్లుగా గుంటూరు, తెనాలి ఉప విద్యాశాఖ అధికారులు పి.వెంకటేశ్వరరావు, ఎన్.నిర్మల, ప్రభుత్వ పరీక్షల ఏసీ కె.వెంకటరెడ్డి ఉంటారు. సెక్రెటరీగా తెనాలి మండలం, బుర్రిపాలెం జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గోగిశెట్టి లలితప్రసాద్ నియమితులయ్యారు. అదే విధంగా సభ్యులుగా తురకపాలెం జెడ్పీహైస్కూల్ హెచ్ఎం ఎ.తిరుమలేష్, చౌత్రా గవర్నమెంట్ హైస్కూల్ హెచ్ఎం బి.విజయలక్ష్మి, గుంటూరు సెయింట్ జోసఫ్ హైస్కూల్ హెచ్ఎం ఆర్.శ్రీలక్ష్మి, మంగళగిరి బిఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం ఎస్.ఏడుకొండలు, పెదవడ్లపూడి ఎటిపిఎం హైస్కూల్ హెచ్ఎం బి.ప్రకాశం, నారాకోడూరు జెడ్పీహైస్కూల్ హెచ్ఎం యం.ఏడుకొండలు, గుంటూరు, రైలుపేట కన్నా స్కూల్ హెచ్ఎం వి.వెంకటేశ్వర్లు, వెంగళాయపాలెం జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం సి.జె.మణికుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన మొదటి కార్యవర్గ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు. వీరు మూడేళ్లపాటు కార్యవర్గంలో కొనసాగుతారు.

విజయవాడలో రేపటి ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - విలేకర్లు యంత్రాంగం

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూన్ 30వ తేదీ విజయవాడ అలంకార్ సెంటర్ ధర్నా చౌక్ వద్ద జరుగు మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం, రైతు, ప్రజాసంఘాల నాయకులు పిలుపిచ్చారు. గురువారం జిల్లాలో పలు చోట్ల పోస్టర్ ఆవిష్కరణ, విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

పెదనందిపాడులో పాత బస్టాండ్ సెంటర్‌లో ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు ముద్దన వెంకటేశ్వర్లు తదితరులు పోస్టర్ ఆవిష్కరించారు. కాకుమాను మండలంలో కొండపాటూరు, గార్లపాడు, కాకుమాను, కొమ్మూరు, పెద్దివారిపాలెం గ్రామాలలో విజయవాడ ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ నాయకులు చుక్కా యానాదులు, నల్లమోతు రాజేంద్ర, పి రామ్మోహన్‌రావు ప్రచారం నిర్వహించారు. తాడేపల్లి ఎంటిఎంసి పరిధిలో గుండిమెడ, చిర్రావూరులో రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు డి వెంకటరెడ్డి,నాయకులు పల్లె కృష్ణ, బత్తుల సంసోను, బొప్పన గోపాలరావు పాల్గొన్నారు. కొల్లిపర మండలం అన్నవరం గౌడపాలెం, హనుమాన్ ఫాలెం, తూములూరు, దావులూరు, కొల్లిపరలో ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, ముద్దన సాంబశివరావు, పి.శ్రీనివాసరావు, ఎ.నాగేశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు, కె.కిరణ్‌రెడ్డి, ఎం.బాపిరెడ్డి, యు,ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ప్రచారంలో నాయకులు మాట్లాడుతు నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించేందుకు మూడు నల్ల,చట్టాలను తీసుకువచ్చారని, నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీ కేంద్రంలో సంవత్సరం పాటు దేశవ్యాప్తంగా రైతాంగం మహా ఉద్యమం నడిపారని ఆయన అన్నారు. 700 మందికి పైగా రైతులు ప్రాణాలు కోల్పోయిన తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని తెలిపారు. విద్యుత్ చట్ట సవరణ సంస్కరణలను తీసుకువచ్చి వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టే ప్రక్రియను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని అన్నారు. నరేంద్ర మోడీ విధానాలను దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాలలో వ్యతిరేకించినప్పటికీ, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం నరేంద్ర మోడీ విధానాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని ఆయన విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా, పంటల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

పెదనందిపాడులో పోస్టర్ ఆవిష్కరణ

తాడేపల్లి మండలంలో ప్రచారం

కాకుమానులో ప్రచారం

కొల్లిపరలో ప్రచారం

8న కొండవీడును సందర్శించనున్న సీఎస్

ప్రజాశక్తి - యడ్లపాడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. ఎస్ .జవహర్ రెడ్డి వచ్చే నెల 8వ తేదీన కొండ వీడు కోటను సందర్శించ నున్నారు. ఈ విషయాన్ని కొండ వీడు కోట అభివద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి తెలిపారు. వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో జవహర్‌రెడ్డిని కలిసి ఆహ్వానిం చామని, కొండవీడు కోటను, కొండవీడు నగరవనంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆయనకు వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భనలో భాగంగా కొండ వీటి రెడ్డి రాజు పెద్ద కోమటి వేమారెడ్డి రాసిన 'సప్తతీసారము' వ్యాఖ్య, 'అమరు కావ్యం' గ్రంథాలను చీఫ్ సెక్రటరీ,రాష్ట్ర అటవీ దళాధిపతి వై.మధుసూదన్ రెడ్డి లు ఆవిష్కరించనున్నారని, ఈ రెండు గ్రంథాలను కొండ వీడు హెరిటేజ్ సొసైటీ ముద్రిస్తుందని తెలిపారు.

బూత్ లెవల్ అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భవానీ శంకర్ బూత్ లెవల్ అధికారులతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు ఓటర్ల నమోదు ఇతర అంశాల ప్రక్రియపై దృష్టి పెట్టాలని, యువ ఓటర్ల నమోదు ప్రక్రియ ఆధార్ అనుసంధానం, వందేళ్ల వయసు దాటిన ఓటర్ల వివరాలు, ట్రాన్స్ జెండర్స్ వివరాలు సేకరించాలని, చనిపోయిన వారి వివరాలను సేకరించి వాటి తొలగింపునకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఒకే వ్యక్తి ఎక్కువ మంది ఓటర్ల నమోదు చేసే ప్రక్రియ వంటి అంశాలపై విచారణ చేపట్టాలని, అలా చేపడుతున్న వారి వివరాలను సేకరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిటి లక్ష్మీ ప్రసాద్,హైమారావు, విఆర్వోలు పాల్గొన్నారు.

వంద శాతం రాయితీపై కంది విత్తనాలు

ప్రజాశక్తి-బెల్లంకొండ

పొలం గట్లపై నాటేందుకు వందశాతం రాయితీపై కంది విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మండల ఎంపిపి సి హెచ్ పద్మా వెంకటేశ్వరరెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా బెల్లంకొండ మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి డి.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి రైతు తమ కుటుంబ అవసరానికి సరిపడా కందులు వారి పొలాల గట్లపైనే కంది సాగు చేసి పండించుకోవాలని సూచించారు. ఒక హెక్టారు పైరు చుట్టూ గట్ల మీద వేసుకొనేందుకు ఒక కిలో కందులు సరిపోతాయని, వంద శాతం రాయితిపై వీటిని ఆయా గ్రామ రైతు భరోసా కేంద్రాల్లో పంపిణికి సిద్ధంగా ఉన్నాయని, మండలానికి మొత్తం 1600 కిలోలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కందివిత్తనాలు కావాల్సిన రైతులు వారి ఆధార్, మొబైల్ నెంబర్, పాసుబుక్ కాపీలతో ఆయా గ్రామ రైతు భరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఇదిలా ఉండగా, మండలంలోని కందిపాడు గ్రామ సచివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని ఎంపిపి ప్రారంభించారు. అనంతరం వాలంటీర్లు, గృహసారథులతో కలిసి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.

'ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్‌కు ఆగస్టు వరకు ఆగాల్సిందే'

- కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం ప్రిన్సిపాల్ తీరుపై తల్లిదండ్రుల విమర్శలు

ప్రజాశక్తి - అచ్చంపేట

ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు ఆగస్టు వరకు ఆగాల్సిందేనని అచ్చంపేట మండలం కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం ప్రిన్సిపాల్ చెబుతుండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. అచ్చంపేట మండలం గ్రామీణ, వెనుకబడిన ప్రాంతం. ఈ ప్రాంతంలో వారు చదువుకు దూరం అవుతున్నారనే ఉద్దే శంతో ప్రభుత్వం బాలికల కోసం కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. పదవ తరగతి వరకు మాత్రమే విద్యాభ్యాసం హాస్టల్ వసతి అన్ని ఏర్పాట్లు చేశారు. పదో తరగతి తర్వాత ఉన్నత విద్య చదవాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో ఆడపిల్లలు విద్యకు దూరం కాకుండా ఇంటర్మీడియట్ కూడా ప్రవేశ పెట్టారు. ఈ క్రమంలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకోవాలంటూ బాలిక అభివృద్ధి విద్యాభ్యాస జిల్లా కార్యాలయం తెలిపింది. ఈ విషయం తెలియని కొందరు విద్యార్థినులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోలేదు. ఇక్కడ ఎంపిసి గ్రూపు మాత్రమే ఉంది. అదీ కూడా 40 మందికి మాత్రమే ఖాళీలు ఉంటాయి. ఆన్‌లైన్‌లో 30 మంది దర ఖాస్తు చేసుకున్నారు. జూన్ 12 నుండి పాఠశాలలు తెరవడంతో ఇంటర్మీడియట్‌లో తమ పిల్లలను చేర్పించే నిమిత్తం అచ్చంపేట కస్తూరి బా గాంధీ బాలికా విద్యాలయానికి విద్యార్థినుల తల్లిదండ్రులు ఇటీవల వెళ్లారు.

'ఎన్ని మార్కులు వచ్చాయి? అత్యధికంగా వచ్చాయా? గ్యారెంటీగా ఇక్కడ ఉండి చదువుతారా? ఆలోచించుకోండి' అని ప్రిన్సిపాల్, విద్యార్థుల తల్లిదండ్రులతో చెప్పడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. చదవడం గ్యారెంటీ ఏంటి తల్లిదండ్రులు అయోమయంలో పడేస్తున్నారు. 'ఫోన్ నెంబర్ ఇచ్చి వెళ్లండి.. మేము కబురు చేస్తాం' అన్న ప్రిన్సిపాల్ ప్రశ్నకు, 'ఎప్పుడు కబురు చేస్తారు?' అని విద్యార్థినుల తల్లిదండ్రులు అడగడం.. 'ఆగస్టు నెలవరకు పడుతుంది' అని ప్రిన్సిపాల్ చెప్పడం విడ్డూరంగా ఉందని తల్లిదండ్రులు విమర్శలు చేసున్నారు. రాజకీయ నాయకుల సిఫార్సు ఉంటేనే అడ్మిషన్లు ఇస్తున్నారని కొందరు తల్లి దండ్రుల ఆరోపణలు. ప్రైవేట్ కాలేజీలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు పెట్టలేక ప్రభుత్వం ఉచితంగా విద్య,హాస్టల్ వస్తే కల్పిస్తుందని ప్రభుత్వం చెబు తుంటే, సిఫార్సులపె అడ్మిషన్లు ఇవ్వడంపై పలు సం దేహాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థినుల భవిష్యత్తుతో ఆడుకోవడం తగదని, ఇటువంటి సంఘటనలు జరగ కుండా ఉన్నతాధికారులు చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మాజీ ప్రధాని పివికి నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా కరస్పాండెంట్

పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు జి.అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని , బహుభాషా కోవిదులు, పి.వి. నరసింహారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అలెగ్జాండర్ మాట్లాడుతూ, భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసిన వ్యక్తి పివి అని కొనియాడారు. నర్సరావుపేట నియోజక వర్గ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో పివి జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. **మాచర్ల :** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో పివి నరసింహా రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో పార్టీ ఇన్‌ఛార్జి డాక్టరు యరమల రామ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

'రాజకీయ లబ్దికోసం అసత్య ఆరోపణలు'

ప్రజాశక్తి-మాచర్ల

తెలుగుదేశం పార్టీ నాయకులు అసత్య ఆరోపణలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రజలతో తిరస్కరించబడిన తెలుగుదేశం నేతలు, ప్రజలకు మాయ మాటలు చెప్పి, మాయ మాటలతో యాత్రలు చేసి లబ్ది పొందేందుకు తప్ప బస్సు యాత్రలో మరోక అంశం లేదని దుయ్యబట్టారు.

వినతిపత్రం ఇస్తున్న సిఐటియు మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు

10,11 తేదీల్లో కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-నాదెండ్ల

స్థానిక అంగన్వాడీ ప్రాజెక్టులో ఎ.రమాదేవి అధ్యక్షతన సమావేశం జరిగింది. సిఐటియు మండల కార్యదర్శి పేరు బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జూలై 10,11 తేదీలలో అంగన్వాడీ సమస్యలపై నరసరావుపేట కలెక్టర్ ఆఫీస్ వద్ద 36 గంటలు ధర్నా కార్యక్రమం జరుగుతుందని అన్నారు. కనీస వేతన రూ.26 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు అందరూ ఈ ధర్నాకు హాజరు కావాలని కోరారు. ఈ మేరకు నాదెండ్ల సిడిపిఒకు వినతిపత్రం అందజేశారు.

ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు

ప్రజాశక్తి - రెంటచింతల

ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేటు పాఠ శాలలు పని వేళలు ఉండాలని, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎంఇఒలు వెంకటేశ్వర్లు, వై శివ నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు బుధవారం మండల పరిషత్ కార్యా లయంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల తో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ టెస్ట్ బుక్స్ సంబంధించి ఐదు శాతం అడ్వాన్స్ చలానా రూపంలో అధికారులకు చెల్లించాలన్నారు ఫీజుల వివరాలను డిస్ప్లే మీద బోర్డులో ఉంచాలన్నారు నూతనంగా చేరిన విద్యార్థుల జాబితాను ఆన్‌లైన్‌లో ఉంచాలని అన్నారు.

బాధ్యతలు స్వీకరించిన అల్లి సురేష్

రెంటచింతల ఎంఇఒ-1 గా అల్లి సురేష్ బుధవారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టారు ఆయన మాచర్ల -2 నుంచి ఇక్కడికి వచ్చారు. ఇప్పటి దాకా ఇక్కడ పనిచేసిన వెంకటేశ్వర్లు కావూరుకు బదిలీ అయ్యారు అలాగే, రెంటచింతల ఎంఇఒ-2 గా వై శివ.నాగేశ్వరరావు వ్యవహరిస్తున్నారు

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి - రెంటచింతల

పార్టీలకు,కుల,మతాలకు అతీతంగా ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని మేజర్ పం చాయతి రెంటచింతల సర్పంచి పూజల పుష్పవతి రామయ్య అన్నారు. బుధవారం రెంటచింతల సచి వాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎంపిపి దాసరి చౌడేశ్వరి అధ్యక్షత వహించారు. వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ఇతర అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో తహ శీల్దార్ కె.పుల్లారావు, ఎంపిడిఒ మహాలక్ష్మి, జీడి సిఎం ఎస్ చైర్మన్ ఎం.కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ ఎం. శ్రీనివాసరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఏరువా ప్రమీల విజయ రెడ్డి, ఈవోపీఆర్డి రామచంద్రరావు, ఆర్డబ్ల్యూ ఎస్ ఎఇ నరేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

ఫణిదంలో పర్యటించిన కన్నా

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ మండలంలోని ఫణిదంలో పర్యటించారు. భవిష్యత్‌కు గ్యారంటీ బస్సు యాత్రలో భాగంగా ఫణిదంలో జరిగే బహిరంగ సభా వేదిక స్థలాన్ని టిడిపి నేతలతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం తొలి విడత మేనిఫెస్టో బస్సుయాత్రను విజయవంతం చేయాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు.

'చెత్తపన్ను కట్టక పోతే పథకాలు రావంటున్నారు'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా స్థానిక 10వ వార్డులో 3వ రోజు పిల్లల కంపెనీ వద్ద నుండి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆ వార్డు అధ్యక్షులు అజా రుద్దీన్, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు కమల్ బాషా, మహిళా నాయ కురాలు రమాదేవి ఇంటింటికి వెళ్లి టిడిపి మినీ మ్యానిఫెస్టో లోని అంశాలను వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధిని వార్డు ప్రజలకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు పలు సమస్యలను ఏకరువు పెట్టారు. విద్యుత్ బిల్లులు భారీగా వస్తున్నాయని కొందరు స్థానికులు, వృద్ధాప్య పింఛన్ తొలగించా రని, కారణాలు అడిగితే చెప్పడం లేదని ఓ వృద్ధురాలు చెప్పారు. చెత్త పన్ను కట్టకపోతే అమ్మఒడితో పాటు ఏ ప్రభు త్వ పథకం రావని వాలంటీర్లు చెబుతున్నారని మహిళలు టిడిపి నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో వార్డు సెక్రెటరీ షేక్ దరియావలి పాల్గొన్నారు

పిసపాడు నుండి పెదపాలెం వరకు ర్యాలీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

'భవిష్యత్ కు గ్యారెంటీ' పేరుతో నిర్వహించే 'చైతన్య బస్సు' యాత్రను జయప్రదం చేయాలని టిడిపి నాయకులు బుధవారం కోరారు. పిసపాడు నుండి పెదపాలెం వరకు జరిగే ర్యాలీలో పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో..

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర సభా కార్యక్రమం నిర్వ హించారు ఈ కార్యక్రమానికి గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అధ్యక్షత వహిం చారు. ముఖ్య అతిథులుగా కన్నా లక్ష్మీ నారాయణ, పత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనంద్ బాబు, జీవీ ఆంజనేయులు , బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు.

సిఐను సత్కరించిన నేతలు

ప్రజాశక్తి - దాచేపల్లి

దాచేపల్లి మండలం దాచేపల్లి పోలీస్ స్టేషన్లో కొత్తగా వచ్చిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేం ద్ర బాబుని స్థానిక వైసిని నేతలు సత్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కోటా కృష్ణ, వైస్ ఎంసిసి అబ్దుల్ సత్తార్, శ్రీహరి, అశోక్, కోటయ్య పాల్గొన్నారు..

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు జెవి రాఘవులు

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వండి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పదహారేళ్లుగా నివసిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు, ఇంటి పన్ను కల్పించాలని మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలోని నిమ్మగడ్డ రామ్మోహన రావు నగరవాసులు సచివాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించి కార్పొరేషన్ అధికారులకు అర్జీలు అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ 2007 నుండి పేదలు నివసిస్తున్న నిమ్మగడ్డ రామ్మోహనరావునగర్‌కు ఎంపి రాయపాటి సాంబశివ రావు నిధులు ద్వారా విద్యుత్, ఎమ్మెల్సీ ఎస్ లక్ష్మణరావు నిధుల ద్వారా కృష్ణా వాటర్, ప్రస్తుత ఎంపీ విజయసాయిరెడ్డి, మండల పరిషత్ నిధులు ద్వారా సిసి రోడ్లు ఏర్పాటు చేసిన అధికారులు 225 జీవో ప్రకారం గ్రామంలో వివిధ పోరంబోకు స్థలాల్లో నిమ్మగడ్డ రామ్మోహన రావు నగర్ లో నివసించు పేదలందరికీ పట్టాలిచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మొసలి పకీరయ్య, కార్యదర్శి వుద్దంటి దుర్గారావు, చిట్టేల జనార్ధనరావు, చిట్టేల సీతా రామాంజనేయులు, చిట్టేల గిరిధరరావు, గడ్డం అజయ్ కుమార్ ,వెంగళ రామారావు, ఆనందం, బాబ్జి, బిట్ర రాంబాబు, వద్ది సురేష్, గౌరబత్తుల లక్ష్మి పాల్గొన్నారు

30న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి

ట్రూఅప్ ఛార్జీల పేరుతో వివిధ రకాల పెంచిన సర్‌ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీన విద్యుత్ సబ్ స్టేషన్ ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఎం, సిపిఐ నాయకులు తెలిపారు. బుధవారం తాడేపల్లి మేకా అమరా రెడ్డి భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిం చారు. విద్యుత్ భారాలను తగ్గించాలని కోరుతూ జరిగే ధర్నాలో ప్రజలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. సీతానగరం పట్టాభి రామయ్య కాలనీ సబ్‌స్టేషన్, నులకపేట సబ్‌స్టేషన్‌ల వద్ద ధర్నాలు జరుగుతాయని తెలిపారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వెంకటయ్య, కొట్టె కరుణాకరరావు, ఎస్.ముత్యాలరావు, డివి భాస్కర రెడ్డి, డి.శ్రీనివాసరావు, బిట్రా రామారావు పాల్గొన్నారు.

చెవెరా హోమియో బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి నగరంలోని శాసన స్తంభం ఎదురు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చేవెరా హెూమియో సెంటర్‌ను బుధవారం ఎమ్మెల్సీ మురుగుడు హను మంతరావు, ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ హనుమంతరావు మాట్లాడుతూ, మంగళగిరిలో చెవేరా హోమియో సెంటర్ సేవలు ప్రారంభం కావటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ, హోమియో మందుల కోసం విజయవాడ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మంగళగిరిలోనే ఈ తరహా కేంద్రం ప్రారంభం కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. చెవెరా హోమియో సెంటర్ మంగళగిరి బ్రాంచ్ మేనేజింగ్ డైరెక్టర్ చెన్నపాటి వెంకటేశ్వర రాజు మాట్లాడుతూ, మలేషియా నగరంలో హెడ్ ఆఫీస్ ఉందని సమీపంలోని తెనాలి తో పాటు పలు నగరాల్లో హెూమియో సెంటర్ ప్రజలకు అందుబాటులో ఉందని అన్నారు. మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఏంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో మురుగునీరు సమస్యను పరిష్కరించాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆయన డిమాండ్ చేశారు. బుధవారం చిర్రావూరు గ్రామంలో రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో స్థానిక సమస్యలతో పాటు మురుగు నీరు సమస్య ప్రధానంగా ఉందని అన్నారు. పరిసరాలలో వాడుకున్న వ్యర్థపు మురుగునీరు బయటకు పోయే దారి లేక పంట కాలవలో వచ్చి చేరుతుందన్నారు. పంట కాలువలో మురుగు నీరు పొంగి, రోడ్లపైకి వచ్చి చేరుతుందని అన్నారు. మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండడం వలన దోమలు అధికంగా ప్రబలి, ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. అదేవిధంగా సాగునీరులో మురుగునీరు కలవడం వలన పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పంటలకు తెగుళ్ల వచ్చి, దిగుబడులు తగ్గి రైతుల నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.

చిర్రావూరులో రైతు సంఘం నాయకులతో కలిసి పర్యటిస్తున్న సిపిఎం మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి

తక్షణమే గ్రామంలో మురుగినీటి సమస్యను పరిష్కరించేందుకు మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు త్వరతగతిన చర్యలు చేపట్టి, డ్రైన్స్ నిర్మాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివ శంకరరావు, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ, బత్తుల సంసోను, బొప్పన గోపాలరావు, పల్లపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై స్పందించకపోతే బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - తాడికొండ

బెల్ట్ షాపులను నిర్మూలించాలని ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పొన్నెకల్లు గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షులు పప్పులు సీతారామరెడ్డి అన్నారు. బుధవారం గ్రామ వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీతారామరెడ్డి మాట్లాడుతూ పొన్నెకల్లులో పదికి పైగా బెల్ట్ షాపులు ఉన్నాయని అన్నారు. పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మద్యం షాపును స్థానిక ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి వలన బండారుపల్లి గ్రామానికి తరలించడం జరిగిందన్నారు. స్థానికంగా మద్యం షాపు లేకపోవడంతో కొనుగోలు దారులు తాడికొండ,లామ్,బండారుపల్లి,రావెల గ్రామాల నుండి మద్యం తీసుకొచ్చి బాటిల్ పై వంద రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నా రని అన్నారు. గ్రామంలో 24 గంటలు మందు అందుబాటులో ఉంటోందన్నారు. ఎక్సైజ్ పోలీస్ అధికారులు మామూలు దండుకొని తూతూ మంత్రం చర్యలు తీసుకోవడం విమర్శలకి

మాట్లాడుతున్న పొన్నెకల్లు గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షులు పప్పులు సీతారామరెడ్డి

తావిస్తుందని అన్నారు. బెల్ట్ షాపులపై ప్రభుత్వం స్పందించకుంటే జూలై 8వ తేదీన పొన్నెకల్లు నుండి ముఖ్యమంత్రి కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు. రాజకీయ నాయకుల అండదండలతో అడ్డరోడ్డు రెస్టారెంట్ అండ్ బార్ నిర్వాహకులు మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో ఉప సర్పంచ్ పల్లా విజయలక్ష్మి ,వైసిపి నాయకులు చింతల భాగ్యరావు కన్నబోయిన నాగయ్య గుర్రం హనుమంతరావు పల్లా సుబ్బయ్య దొడ్ల విజయ షేక్ ఖాసిం పాల్గొన్నారు

దుష్ప్రచారం నమ్మొద్దు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నగరంలోని ఎయిమ్స్ వైద్యశాల వెంబడి గల ఎకో పార్కు లోని వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లో కొన్ని శక్తులు ఓ గ్రూప్ గా తయా రయ్యాయని అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ అటువంటి శక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన అన్నారు. గడువు సమయం ముగిసినప్పటికీ తాము రాజీనామా చేయడం లేదు అంటూ వచ్చిన విమర్శలను ఆయన కొట్టి పారేశారు. తమ అసో సియేషన్ లోనే ఓ వర్గం ఇలా దుష్ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. 40 మందితో ప్రారంభమైన అసోసియేషన్ నేడు 172 మందితో కొనసాగుతోందని కేవలం 30 మంది మాత్రమే 500 చెల్లించి సభ్యత్వం రెన్యువల్ చేయించుకున్నారని మిగిలిన వారు చెల్లించిన తరువాత తాము రాజీనామా చేస్తామని అన్నారు. అసోసియేషన్ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కొందరు ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి వీసం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,ఎ కో పార్క్ అభివద్ధికి వాకర్ అసోసియేషన్ ఎంతగానో కషి చేసిందని తెలిపారు. అటవీశాఖ అధిపతి మదుసూదన్ రెడ్డి ప్రత్యేక దష్టి సారించారని తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు రాచకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొందరు చేస్తున్న ఆరోపణలను నమ్మవద్దని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల కోటేశ్వరరావు

ఎన్నారై కోటా, కమ్యూనిటీ సైన్స్ లలో ప్రవేశాలకు దరఖాస్తుల

ప్రజాశక్తి - తాడికొండ

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 2023-24 విద్యా సంవ త్సరానికి గాను ఎన్నారై కోటా, కమ్యూనిటీ సైన్స్ లలో ప్రవేశాలకు దరఖాస్తుల కోసం ఎఎన్‌జిఆర్ ఎయు డాట్ ఎసి డాట్ ఇన్ నుండి అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకోవాలని ఆంగ్రు రిజిస్టర్ జి .రామారావు బుధవారం తెలిపారు. జూలై 17వ తేదీ లోపు లాంలోని ఆంగ్రు విశ్వవిద్యాలయంలో లేదా పోస్ట్ ద్వారా అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆంగ్రు వెబ్‌సైట్‌ను సందర్శిం చాలని తెలిపారు. బిఎస్సి (హన్స్),అగ్రికల్చర్ (ఫుడ్ టెక్నాలజీ) కోర్సులకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు జూలై మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు వివరించారు.

కొనసాగుతున్న నిరసన

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల నికో ఆగ్రో ఆయిల్ కంపెనీ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం ఏ సమయంలోనైనా సమ్మెలోకి వెళ్తామని యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి ఎస్ ఎం భాషా స్పష్టం చేశారు. బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో కంపెనీ వద్ద సమ్మె డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ యాజమాన్యం మొండి వైఖరి వీడి కార్మికులతో చర్చలు జరపాలన్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత యాజమాన్య కక్ష్య చర్యలు సాధింపుగా ఉన్నాయన్నారు. కొద్దిమంది కార్మికులను తొలగించేందుకు ఇచ్చిన నోటీసులను బేషరతుగా వెనక్కి తీసుకున్న తర్వాతే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కె.వీర్రాజు, యం.వెంకటేష్, సి హెచ్ వెంకటేశ్వర్లు, జిఎస్ కే బాబు, జాన్ పీరా ,పి సుధాకర్ రెడ్డి, షేక్ మీరా సాహెబ్, వి సాంబయ్య, షేక్ ఇమాంషా, ఆర్ రాజేష్, కే సాంబశివరావు, ఆర్ రాంబాబు పాల్గొన్నారు.

బాధితుడికి టిడిపి సాయం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని ఏడో వార్డుకు చెందిన కోన గంగాధర్ ఇటీవల ప్రమాదంలో కాలు పోగొట్టు కున్నాడు. స్థానిక నాయకులు జరిగిన సంఘటనను నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. తాను వెంటనే స్పందించి మూడు చక్రాల బండిని గంగాధర్‌కు అందించాలని స్థానిక నాయకులకు తెలి పారు. ఆ మేరకు బుధవారం బండిని అందజేసిన వారిలో ఎ.చెన్నయ్య, బి.రామకృష్ణారావు, వై.అచ్చి బాబు, ఎ.ప్రభుదాస్, ఎండి అబ్దుల్లా బాబు, కె.అనిల్ తదితరులు ఉన్నారు.

క్రికెట్ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని డోలాస్‌నగర్, మారుతినగర్ టీమ్‌లకు రెండు క్రికెట్ కిట్లను తాడేపల్లి టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు బుధవారం అందజేశారు. క్రీడలను ప్రోత్సహించడానికి క్రీడాకారులకు సహాయ సహకారాలు అందించడానికి టిడిపి సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.దాసు, బి.రామకృష్ణారావు, ఇ.పెంచలయ్య, ఆర్.కిరణ్, టి.నరేష్, బి.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-తెనాలి

పెదకాకానిలోని దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు బుధవారం జరిగింది. పర్యవేక్షణ అధికారిగా దేవాదాయ శాఖ అధికారిగా భావన్నారాయణస్వామి దేవ స్థానం సహాయక కమిషనర్ ఆర్ రమణమ్మ, ఆలయ సహాయక కమిషనర్ ఎన్ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు లెక్కిం పు కొనసాగింది. లెక్కింపులో మూడు నెలల కాలవ్యవధికి రూ.50,92,448 నగదు, 23.900 మిల్లి గ్రాముల బంగారం,1240 గ్రాములు వెండి, 51 అమెరికన్ డాలర్లు, అరబిక్ కరెన్సీ ఐదు దినార్లు, ఐదు కెనడా డాలర్లు వచ్చినట్లు సహాయక కమిషనర్ తెలిపారు. లెక్కింపులో పెదకాకాని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, సేవా సమితి సభ్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొనగా స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-గుంటూరు : జాతీయ స్థాయిలో 2023 సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు అర్హులైన ఉపాధ్యాయుల నుండి ప్రతిపాదనలు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మండల/ ఉప విద్యాశాఖ అధికారి ద్వారా ఈనెల జులై 15వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా http://nationalawardstoteachereducation.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఆన్లైన్ ద్వారా వర్సిటీలో సర్టిఫికెట్లు జారీ

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఆన్లైన్‌లో సర్టిఫికెట్లు పొందేందుకు నూతనంగా ఈ - సర్వీసెస్ కు శ్రీకారం చుట్టింది. విద్య పూర్తయిన తర్వాత వర్సిటీకి రాకుండా నేరుగా ఏఎన్యూ ఈ -సర్వీసెస్ ద్వారా సర్టిఫికెట్లు పొందేందుకు వర్సిటీ అవకాశం కల్పించింది. ఆ మేరకు వర్సిటీ రూపొందించిన డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ ఏఎన్యూ ఈ సర్వీసెస్ డాట్ ఇన్ వెబ్సైట్‌ను బుధవారం వర్సిటీ విసి పి.రాజశేఖర్ ప్రారంభించారు. ఈ వెబ్సైట్లో పేర్లు నమోదు చేసుకొని వివరాలను పొందుపరిచినట్లయితే ఇంటి వద్ద నుండి సర్టిఫికెట్లను పొందవచ్చు. నిర్ణీత ఫీజును చెల్లించి సర్టిఫికెట్లను పొందవచ్చు. సాధారణ రుసుము చెల్లించిన వారికి 20 రోజుల్లో, తత్కాల్ పద్ధతిలో కట్టిన వారికి మూడు రోజుల్లో వారికి స్కాన్డ్ సర్టిఫికెట్లను కూడా అందించ నున్నారు. కార్యక్రమంలో రెక్టార్ పి వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ బి కరుణ, సిఈ బి నర్సారెడ్డి, ఏసీఈ ఆర్ ప్రకాష్ రావు, వికాసా అధ్యక్షులు టి.అనిల్ కుమార్, కార్యదర్శి కే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎంఎంఎం ఫార్మసీ కళాశాల అధ్యపకునికి డాక్టరేట్

ప్రజాశక్తి-పల్నాడు కరస్పాండెంట్

స్థానిక కేసనపల్లిలోని ఎంఎంఎం ఫార్మసీ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న బండ్లమూరి రామారావు డాక్టరేట్ పొందారు. ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలో వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్ విశ్వవిద్యాలయం, సేలం, తమిళనాడు నుంచి డాక్టరేట్ పొందినట్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రసాదరావు మాట్లాడుతూ ఈ డాక్టరేట్ 'హెచ్.పి.ఎల్.సి మరియు ఎల్.సి-ఎంఎస్/ఎంఎస్ పద్ధతులను ఉపయోగించడం ద్వారా ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్‌లలో బహుళ సమ్మేళనాల విశ్లేషణాత్మక అభివృద్ధి మరియు ధ్రువీకరణ' అంశంపై పరిశోధనకు లభించిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది డాక్టరేట్ పొందిన రామారావుకు అభినందనలు తెలిపారు.

ముట్లూరులో అంబటి రాయుడు పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అంబటి రాయుడు

ఇండియా మాజీ క్రికెట్ ప్లేయర్ అంబటి తిరుపతి రాయుడు బుధవారం చేబ్రోలు మండలం, ముట్లూరులో పర్యటించారు. గ్రామ పెద్దలతో కలిసి గ్రామంలో తిరుగుతూ గ్రామస్తులను పలకరించి వారి బాగోగులు తెలుసుకున్నారు. స్థానిక యువతతో ముచ్చటించారు. ఉన్నత విద్యతోనే ప్రతి ఒక్కరూ బంగారు భవిష్యత్ సాధిస్తారని, కావున విద్యను అశ్రద్ధ చేయకుండా క్రీడల్లోనూ రాణించాలన్నారు. గ్రామ స్థాయిలో ఎంతో మంది ప్రతిభ గల వారు విద్యలోనూ, క్రీడల్లోనూ రాణిస్తున్నారని, వారికి తగిన ప్రోత్సాహం లభిస్తే అద్భుత ఫలితాలు వస్తాయని చెప్పారు. గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి మాట్లాడారు. వారి చదువు గురించి ఆరా తీశారు. తర్వాత విద్యార్థులతో కలిసి స్కూల్లోనే మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం వంగవీటి రంగా విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా రాయుడిని చూసేందుకు యువత పెద్ద సంఖ్యలో వచ్చింది.

తెనాలి తహశీల్దార్‌కు రివర్షన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెనాలి తహశీల్దార్ కె.రవిబాబుకు డిప్యూటీ తహశీల్దార్‌గా రివర్షన్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రవిబాబు గతంలో ప్రకాశం జిల్లా కొత్తపట్నం తహశీల్దార్‌గా ఉన్న సమయంలో పలు అక్రమాలకు పాల్పడ్డారని అభియోగాలు ఉన్నాయి. 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ ప్రభుత్వ వెబ్‌ల్యాండ్‌లో మార్పులు చేశారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందనే ఫిర్యాదులపై ఆయన పై విచారణ జరిగింది. ఈమేరకు అభియోగాలు నిర్ధారణ కావడంతో రాష్ట్ర భూపరిపాలన కమిషనర్ సాయి ప్రసాద్ తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అంతేగాక అభియోగాలను రవిబాబు సర్వీసు రిజిస్టర్‌లో కూడా నమోదు చేయాలని ఆదేశించారు.

ప్రైవేటు హాస్పిటల్‌కు కమిషన్ వడ్డింపు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్ : రోగికి ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయకుండా, శస్త్ర చికిత్సకు నేరుగా నగదు వసూలు చేయటమే కాకుండా, చెల్లించిన నగదుకు రసీదులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేసినందుకుగాను గుంటూరు నగరంలోని మైత్రి మల్టీసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి వినియోగదారుల కమిషన్ రూ.1.55లక్షలు చెల్లించాలని తీర్పునిచ్చింది. తెనాలికి చెందిన కె.సురేష్ గాల్‌బ్లాడర్ శస్త్ర చికిత్స కోసం గుంటూరులోని మైత్రీ హాస్పిటల్లో 2021 మే 23న చేరాడు. అతని వద్ద నుంచి రూ.2.5 లక్షలు హాస్పిటల్ యాజమాన్యం వసూలు చేసింది. ఈ ఆపరేషన్ ఆపరేషన్ ఆరోగ్యశ్రీ ద్వారా చేసే అవకాశం ఉన్నా, యాజమాన్యం డబ్బులు వసూలు చేసింది. దీంతో సురేష్ కనీసం సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంటానని, రసీదులు, రిపోర్టులు ఇవ్వాలని అడిగాడు. కానీ యాజమాన్యం తిరస్కరించింది. దీనిపై సురేష్ స్పందనలో ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. దీంతో బాధితుడు గుంటూరు జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. ఇరువురి వాదనలూ విన్న వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు టి.సునీత, కమిషన్ సభ్యులు కె.విజయలక్ష్మి, జి.పున్నారెడ్డి హాస్పిటల్ యాజమాన్యం బాధితుడికి రూ.1.35 లక్షలు నష్టపరిహారం, అలాగే బాధితుడ్ని మానసికంగా వేధించినందుకుగాను రూ.15వేలు, కోర్టు ఖర్చుల కింద రూ.5వేలు మొత్తం రూ.1.55 లక్షలు చెల్లించాలని తీర్పునిచ్చారు. తీర్పు వెలువరించిన ఆరువారాల్లోగా చెల్లించాలని, లేకుంటే 9 శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఫిర్యాదుదారుడి తరపున న్యాయవాది యం.రమేష్ వాదించారు.

జిల్లాలో 1,59,594 మందికి అమ్మఒడి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థుల తల్లులకు మెగా చెక్కు అందచేస్తున్న కలెక్టర్, ప్రజా ప్రతినిధులు

గుంటూరు జిల్లాలో నాల్గవ విడత అమ్మఒడి కింద రూ.1, 59,594 మంది తల్లుల ఖాతాల్లో రూ.239 కోట్ల, 39 లక్షల, 10వేలు జమ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న అమ్మఒడి నాల్గవ విడత నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాలకు పార్వతిపురం మన్యం జిల్లా కురుపాంలో బటన్ నొక్కి జమచేసే కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని గుంటూరు, కలక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాలి గిరిధరరావు, కిలారి వెంకట రోశయ్య, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరి రావు, నెడ్ కాప్ డైరెక్టర్ చిన్నపరెడ్డి, నగర డిప్యూటీ మేయర్ సజీలా, తాడికొండ నియోజకవర్గ ఇన్ చార్జ్ కత్తెర సురేశ్ కుమార్ వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్ రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు. జెవికె కిట్లు, గోరుముద్ద, నాడు-నేడు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు, ఆణిముత్యాలు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్య ద్వారానే ప్రజల భవిష్యత్ మారుతుందని అన్నారు. అనంతరం విద్యార్థుల తల్లులకు రూ.239,39,10,000ల మెగా చెక్కును అందించారు. కార్యక్రమంలో పాఠశాల విద్య రీజనల్ జాయింట్ డైరెక్టర్ వి.ఎస్.సుబ్బారావు , డిఈఓ శైలజ, ఉర్దూ డిఐ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

పాలనలో తెలుగుకు ప్రాధాన్యం ఇవ్వండి

అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ కార్యాలయాల్లో పాలనా భాషగా తెలుగు అమలు అధికారుల సమిష్టి కృషి ద్వారానే సాధ్యం అవుతుందని రాష్ట్ర అధికార భాషా సంఘం గౌరవ అధ్యక్షులు పి విజయబాబు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డీఆర్సీ సమావేశ మందిరంలో ప్రభుత్వ శాఖల్లో అధికార భాష అమలు తీరును రాష్ట్ర అధికార భాష సంఘం గౌరవ అధ్యక్షులు పి విజయబాబు, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర అధికార బాషా సంఘం సభ్యులు జయ చంద్రారెడ్డి, జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. పి విజయబాబు మాట్లాడుతూ తెలుగు భాష వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సజీవ స్రవంతి అయిన తెలుగు బాషా పై విమర్శలు చేయటం తగదన్నారు. పేదకుటుంబాల్లోని పిల్లలకు అంతర్జాతీయ స్థాయిలో విద్యాబోధన అందించటానికి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధిస్తూ పాఠ్యాంశాలలో తెలుగు భాషసంస్కృతిని పొందుపరిచారన్నారు. ప్రభుత్వ శాఖలలో నిర్వహించే ఉత్తర ప్రత్యుత్తరాలు ,తెలుగులో అర్జీలు సిద్ధం చేయటం ఆంగ్లం కంటే సులువుగా ఉందన్నారు. కంప్యూటరు ద్వారా తెలుగులో సులభంగా దస్త్రాలు రూపొందించటంపై సాంకేతిక సిబ్బందితో ఉద్యోగులకు శిక్షణ అందించాలన్నారు. రెవెన్యూ, పోలీస్ శాఖ లలో బ్రిటిష్ వారి నుంచి వచ్చిన కొన్ని కరోనిలియం పదాలు వలన కొంత సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని వాటిని సైతం సరళమైన తెలుగు పదాలుగ అనువదించటానికి బాషాభిమానులు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో తెలుగును పాలన వ్యవహారాలలో పటిష్టంగా అమలు చేయటికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర అధికార బాషా సంఘం సభ్యులు జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో ఉత్తర, ప్రత్యుత్తరాలు తెలుగుబాషాలోనే నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ సామన్య ప్రజలకు ప్రభుత్వ సేవలకు సంబంధించిన అంశాలను అర్ధవంతంగా, స్పష్టంగా తెలియజేయటానికి తెలుగు బాషా ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో స్పందనలో ప్రజలు అందించిన అర్జీలలో 90 శాతం తెలుగు బాషాలోనే సమాధానం ఇస్తున్నామని, త్వరలోనే నూరు శాతం అర్జీలకు సమాధానం తెలుగులోనే ఇవ్వటం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలలో అధికారబాషా అమలుపై ప్రతి వారం సమీక్షలు నిర్వహించటం జరుగుతుందని, తక్కువుగా అధికార బాషా అమలు చేస్తున్న శాఖల అధికారుల నుంచి కారణాలు తెలుసుకొని అమలు శాతం మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

పేరేచర్ల జంక్షన్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల జంక్షన్లో నూతనంగా అత్యాధునిక సిసి కెమెరాల మోనిటరింగ్ అవుట్ పోస్టును గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ బుధవారం ప్రారంభించారు. గుంటూరు, సత్తెనపల్లి, నరసరావుపేట పలు ప్రాంతాల నుండి నేరపూరిత వాహనాలను క్రమబద్ధీకరించడంలో పేరేచర్ల జంక్షన్ పోలీసు వ్యవస్థకు క్రియాశీలకంగా ఉంటుందని ఎస్పి తెలిపారు. పేరేచర్ల జంక్షన్లో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్టులో రూ. 5 లక్షల 20వేల విలువ చేస్తే కెమెరాలను ఏర్పాటు చేశామని, కెమెరాలను ఏర్పాటు చేయడంలో జోసిల్ సంస్థ పాత్ర అభినందనీయమన్నారు. పేరేచర్ల జంక్షన్ పూర్తి పోలీస్ నిఘా నేత్రంలో ఉంటుందని, దీనికి సంబంధించి కెమెరాలు జిల్లా పోలీస్ యంత్రంగం కంట్రోల్లో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేడికొండూరు పోలీస్ స్టేషన్ లోని పలు రకాల కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తుళ్లూరు డిఎస్పి పోతురాజు, మేడికొండూరు సిఐ కె వాసు తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధికి సమన్వయంతో కృషి

తూర్పు నియోజకవర్గంలో పర్యటించిన ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు : నగర అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా పూర్తి సహాయ సహకారాలు అందుతున్నాయని ఎంపి ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి అన్నారు. బుధవారం ఎంపి, మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యే ముస్తఫా, అధికారులు, ప్రజాప్రతినిధులు పీకలవాగు, బి.ఆర్.స్టేడియం, నందివెలుగురోడ్డు, సుద్దపల్లి డొంక, కాకుమానువారితోటలోని వెల్ఫేర్ సెంటర్ వద్ద కార్మిక శాఖ స్థలాల్లో పర్యటించి, అనంతరం కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి జిఎంసిలోని మేయర్ చాంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నగరంలో పాలక వర్గం, అధికారులు సమన్వయంతో వార్డుల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. అయితే పశ్చిమ నియోజకవర్గంతో పోల్చితే తూర్పు నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలలో పనుల్లో జాప్యం జరిగిందన్నారు. బి.ఆర్ స్టేడియం అభివద్ధికి శాప్ అధికారులతో మాట్లాడి సత్వర చర్యలు తీసుకునేలా చర్చిస్తామన్నారు. ప్రతిపాదిత ప్రాంతాల్లో ఆర్‌యుబిలు, ఆర్‌ఓబిల అనుమతులు, నిర్మాణంపై త్వరలో రైల్వే మంత్రిని కలిసి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మేయర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో ప్రధాన సమస్య అయిన మురుగు పారుదలకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ మాకు వ్యక్తిగత అజెండా ఏమీ లేదని, నియోజక వర్గ అభివృద్ధి కోసమే పాటుపడుతున్నామని చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ గత కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే లేవనెత్తిన కల్వర్టుల అంశంలో కూడా ఎమ్మెల్యే ప్రతిపాదించిన ఒక కల్వర్ట్ నిర్మాణ పనులు చివర దశలో ఉన్నాయని, మరో రెండు కల్వర్టుల నిర్మాణం, సి.సి డ్రైన్ నిర్మాణం కూడా పూర్తి చేసి శాశ్వత పరిష్కారంకు రూ. 9.73 లక్షలతో చర్యలు తీసుకున్నామన్నారు. సదరు కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు, షేక్ సజీల, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఈ.ఈ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు..

సురక్ష క్యాంపులపై పర్యవేక్షణ పెంచండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య , కార్యదర్శి రేవు ముత్యాల రాజు , అదనపు కార్యదర్శి డాక్టర్ భరత్ గుప్తా తో కలసి జగనన్న సురక్ష కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సచివాలయాల వద్ద జూలై 1 వ తేది నుండి జరిగే జగనన్న సురక్ష క్యాంపులు సక్రమంగా నిర్వహించి ప్రజలకు అవసర మైన ప్రభుత్వ సేవల ధ్రువీకరణ పత్రాలు అందించే ందుకు ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణకు సంబంధించి వివిధ జిల్లా కలెక్టర్లు తెలిపిన అంశాలకు అవసరమైన సూచనలు అందించారు. గుంటూరు కలక్టరేట్ వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామి రెడ్డి, పాల్గొన్నారు.